# లగ్న పారిజాతం

## ద్వాదశ లగ్న ఫలితాలు





– శ్రీ గోరస వీరభద్రాచార్యులు

విశ్రాంతాచార్యులు

శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

లగ్ననాడీ

# లగ్న పారిజాతం

## తేదీల వారీగా ఫలితములతో


రచన :

పంచాంగకర్త, భాషాప్రవీణ,

“దైవజ్ఞ” **గోరస వీరభద్రాచార్యులు**, ఎం.ఎ.,

విశ్రాంతాచార్యులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,

హైదరాబాదు

పరిష్కర్త :

‘అనువంశిక జ్యోతిషాచార్య’ **గోరస వీరబ్రహ్మాచార్యులు**, ఎం.సి.ఎ.,





ఎం.ఎ., ఆస్ట్రాలజీ

శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,


రిఫెరెన్స్ బుక్


ప్రకాశకులు : ఫోన్ : (0883)246 2565

**మోహన్ పబ్లికేషన్స్**

అజంతా హోటల్ ఎదురుగా

కోటగుమ్మం, రాజమండ్రి - 533 101



కాపీరైట్



వెల : 54-00

**Lagna Paarijaatam –** by Gorasa Veerabadhracharyulu

© ప్రకాశకులవి

ప్రథమ ముద్రణ : ఆగష్టు, 1987

ద్వితీయ ముద్రణ : ఆగస్టు , 2012

© ప్రకాశకులవి

**హెచ్చరిక:** ఈ పుస్తకంలో ఏ భాగాన్నికూడా పూర్తిగా గానీ,
కొంతగానీ కాపీరైట్ హోల్డరు మరియు ప్రచురణకర్త నుండి
ముందుగా రాతమూలకంగా అనుమతి పొందకుండా
ఏ రూపంగా వాడుకున్నా, కాపీరైట్ చట్టరీత్యా నేరం.
**– ప్రచురణకర్తలు**

అక్షరాలంకరణ : **సవేరా గ్రాఫిక్స్,** హైదరాబాద్ – 58.

**ప్రతులకు :** **ఫోన్: (0883) 246 2565**



# మోహన్ పబ్లికేషన్స్

**అజంతా హోటల్ ఎదురుగా**

**కోటగుమ్మం, రాజమండ్రి- 533 101**

Visit Once :- WWW.MOHANPUBLICATIONS.COM

# ఇందులో...

పేజి

**ప్రథమ భాగం - లగ్న పారిజాతం**

1. మేష లగ్నం 6
2. వృషభ లగ్నం 10
3. మిథున లగ్నం 14
4. కర్కటక లగ్నం 18
5. సింహ లగ్నం 22
6. కన్యా లగ్నం 27
7. తులా లగ్నం 32
8. వృశ్చిక లగ్నం 36
9. ధనుర్లగ్నం 39
10. మకర లగ్నం 43
11. కుంభ లగ్నం 47
12. మీన లగ్నం 51

**ద్వితీయభాగం - సంఖ్యాశాస్త్ర ఫలితాలు**

1. మీ పుట్టిన నెల - నెలలో తేదీలు 55
2. శాంతికారక రత్నాలు 78
3. నవరత్నధారణవల్ల కలిగే ఫలితాలు 78
4. నవరత్నాల ఉంగరం నిర్మాణం 79
5. ఏ రత్నమును ధరించాలి? 80

# గ్రంథ సూచన

**ఇం**దు ఇవ్వబడిన లగ్న ఫలితాలు ఆయా లగ్నాలలో గ్రహాల స్థితి, యుతి, దృష్టి లేకున్నచో చాలావరకూ ఫలితాలు సరిపోవును. కాని ఈ సూత్రం సరైంది కాదు, జాతక లగ్నమునకు ఏ గ్రహం స్థితి యుతి దృష్టులుండునో ఆ లక్షణాలు కూడా ఈ లగ్న ఫలితాలకు జోడించి చెప్పాలి. అప్పుడు చెప్పిన విషయాలలో ఎక్కువ శాతం కారకత్వములు ఆ వ్యక్తిని అనుసరించును.

సంఖ్యాశాస్త్ర ప్రకారం చూసినా, గ్రహాల ఫలితాలే చెప్పవలసి ఉంది. సంఖ్యలకు గ్రహాలను అనుసంధించి చెప్పుటయే సంఖ్యాశాస్త్రం. కావున విజ్ఞులు పై విషయాలు గమనించి ఫలితాలను విశ్లేషించ వలసిందిగా ప్రార్థన.

లగ్న ఫలితాలు, చంద్ర లగ్న ఫలితాలు, సూర్య మాస ఫలితాలు అంటే సంఖ్యాశాస్త్ర ఫలితాలు కలిపి సరిచూసుకుని చెపితే వ్యక్తి యొక్క లక్షణములు 70 శాతం వరకూ సరిపోతాయి. దీనికి తోడుగా మహాదశా ఫలితాలను కలిపితే జాతకాన్ని సక్రమంగా చెప్పవచ్చు. ఈ విషయాన్ని పండితులు, సామాన్యులు కూడా గ్రహించాలని సూచించడమైనది.

ఇట్లు

గ్రంథకర్త

## గోరస వీరభద్రాచార్యుల గారి రచనలు

| | |
|---|---|
| పురోహిత దర్శన్ | రూ. 150-00 |
| విశ్వకర్మవాస్తు విద్యారహస్యములు | రూ. 225-00 |
| వాస్తు విజ్ఞాన చంద్రిక | రూ. 100-00 |
| మహాదశా పారిజాతం | రూ. 100-00 |
| 25సం॥ పంచాంగం (2000-2025) | రూ. 250-00 |
| మయవాస్తు | రూ. 120-00 |
| Latitude - Longitude (English) | రూ. 50-00 |
| లగ్నపారిజాతం | రూ. 45-00 |
| నక్షత్రపారిజాతం | రూ. 45-00 |

కాపీలకు :
**మోహన్ పబ్లికేషన్స్,** కోటగుమ్మం, అజంతాహోటల్ ఎదురుగా,
రాజమండ్రి - 533 101. ఫోన్ : 2462565
Visit Once :- WWW.MOHANPUBLICATIONS.COM

# ప్రథమ భాగం

# లగ్న పారిజాతం

## మేష లగ్నం

**అశ్వ 1, 2, 3, 4, భర 1, 2, 3, 4, కృత్తి 1 పాదము**



ఈ లగ్నంలో జన్మించినవారు అభిమానంతులు, తీవ్రమైన కోపం కలవారుగ వుందురు. వీరికి ఉపకార బుద్ధి ఎక్కువ. స్వతంత్రంగ జీవించుటయందు, ఆలోచనా విషయాలందు ఉత్సాహం చూపుచుందురు. ప్రతి విషయంలో ముందడుగు వేయుదురు. పని అనుకూలించక పోయినా నిరుత్సాహపడరు. ఇతరులపై అధికారం చెలాయించవలెనను కోరికతో వుందురు. వీరికి భార్య (జీవిత భాగస్వామి) వలన సుఖం తక్కువగా వుండును. వీరు చేయు పనులలో ఆలస్యం జరిగినా సహింపరు. ఇతరులకు లొంగి వుండరు, ఇతరుల చెప్పుచేతలలో ఉండుటకు అసలు ఇష్టపడరు. త్వరపడుట, అనవసరపు చికాకు కలిగి యుందురు. కోపం కలిగినా, తలచిన పనులను సాధించగలరు. వీరికి వ్యాపారం లాభించదు. పొగడ్తలకు లొంగుదురు, పూర్వ ఆచారాలను ఆచరించగలుగుదురు. కోరికలు అధికంగా వుండి పగటి కలలు కంటుంటారు. యదార్థం మాట లాడుటవల్ల దగ్గరి వారికి సహితం దూరంగా వుందురు. వీరిది స్థిరమైన మనస్సుకాదు. కక్ష సాధింపు స్వభావం కలవారుగా వుందురు,

వీరికి పంచమ భావాధిపతి రవి శుభుడైనచో ధైర్యం, పరీక్ష లందు జయం, ప్రభుత్వంవల్ల ధనలాభం, కీర్తి, సంతానం మొదలగు వాటిని వృద్ధిచేయును.

చంద్రుడు, స్థితివలనను, పక్షబలంనందు, షడ్బలమందు బలవంతుడై శుభదృష్టి కలిగిన శుభఫలితాలు ఇచ్చును. చతుర్థాధి పతిగ పూర్ణుడైన బలవంతుడగును. పాప భావ స్థితివల్ల పాపఫలం ప్రసాదించును.

కుజుడు లగ్నంనకు, అష్టంనకు (1, 8) అధిపతి శుభుడు. లగ్నాధిపత్యాలు అధికంగా ఇచ్చును. వీరికి కుజదశ అధిక యోగం అనుభవించెదరు.

బుధుడు (భాతృ, శతృ) (3,6) భావాలకు అధిపతిగా పాపి. ఇతడు బలవంతుడైనచో పాఫపలాల అధికంగా ఇచ్చును. బలహీను డైనచో వాహన ప్రమాదాలు సంభవింపజేయును. సోదరులకు హాని, అనారోగ్యం తరచుగ కలుగజేయును.

గురుడు భాగ్య, వ్యయ (9,12) భావాల కధిపత్తై శుభుడు నవమ భావఫలాలు అధికంగా ఇచ్చును. బలవంతుడైన ప్రభుత్వ సహాయం, దైవ చింతన, మంచి ఆలోచనలు కలుగజేయును. పాపి అయిన పాపఫలములు ఇచ్చును.

శుక్రుడు ధన, కళత్ర (2, 7) భావాల కధిపతిగ కేంద్రాధిపత్యం ప్రాప్తించిన పాపియగును. శుభగ్రహ దృష్టియున్న పాపియగును. పాపగ్రహ సంబంధం కలిగిన శుభఫలితాలు ప్రసాదించగలడు. వీరి జీవిత భాగస్వామివల్ల చిక్కులు ఎదుర్కొన వలయును.

శని రాజ్యలాభాధిపతిగ (10-11) సముడు, కాని పూర్ణమైన బలం కలిగిన పాపఫలితాలు ఇచ్చును. అయినా ధనసమృద్ధి, స్థిరమైన వృత్తి ప్రసాదించగలడు.

## ద్రేక్కాణ ఫలితాలు

### ప్రథమ ద్రేక్కాణం - మేషం - కుజుడు

వీరికి మేషలగ్న కారకత్వాలు అనుభవానికి వచ్చును. వీరు రాజకీయ జీవితం అనుభవించ గలుగుతారు. నాయకత్వ లక్షణాలు కలిగి ప్రతికార్యమందు ప్రధానపాత్ర వహిస్తారు. రాజకీయాలలో తప్పక పాల్గొనగలరు. వీరికి ఆశలు ఎక్కువ. అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. బుద్ధితో కార్యాలు అనుకూలింపచేస్తారు. పరిస్థితులను అనుకూలంగా మార్చుకొనే సామర్థ్యం కలవారు. ఏకార్యమైనా సమ గ్రంగా పరిశీలించినగాని చేయరు. వీరికి మనోశక్తి ఎక్కువ, ఆత్మ విశ్వాసం ఉత్సాహం అధికంగా ఉండడంవల్ల గొప్పవారు అవుతారు.

### ద్వితీయ ద్రేక్కాణం - సింహం - రవి

ఈ సింహద్రేక్కాణంన జన్మించిన జాతకులు సంపూర్ణ అభివృద్ధి పొందగలరు. వీరు పనిని ఆలోచనా రూపాన చేసి తదుపరి ఆచరణ కావించి ఫలసిద్ధిని పొంద గలుగుదురు. వీరికి బుద్ధితీవ్రత వలన జీవిత నిర్ణయాలు అనుకూలత పొంది తలచిన పనిని సాధించ గలుగుతారు. ముద్రాధికారం కలిగిన వారగుదురు. వీరికి స్పెక్యులేషన్ లాభించును. అన్నిరకాల కార్యాలను సమర్థతతో నిర్వహిస్తారు.

### మూడవ ద్రేక్కాణం - ధనస్సు - గురుడు

వీరికి ప్రయాణాలందు ఉత్సాహం ఎక్కువ. వీరికి ఉన్నత భావాలు అధికంగా వుండును. ఆత్మజ్ఞానమందు ఉత్సాహం చూప గలరు. భగవంతునిపై నమ్మకం ఎక్కువ. లలితకళలలో కొన్నిటి యందు అభినివేశముండగలదు. భావాధిపతి బలహీనుడైన వ్యతి రేకించు మనస్తత్వంగల వారు జన్మింతురు, అయినా వీరు సంఘంలో గౌరవ మర్యాదలతో బ్రతుకగలరు, వీరు తగాదాలకు ముందుంటారు,

కోర్టుల విషయంలో ఆరితేరగలరు, వీరు పట్టినది బంగారమగును. ఏదొక పనిని చేయుచుందురు.

### చంద్రుడు మేషరాశియందున్న ఫలితాలు

మేషంన చంద్రుడున్న ధనవంతుడగును, పుత్రులు కలుగుదురు, కోపం అధికంగా వుండును, ఇతరుల పనులు నేర్పుతో చేయుదురు, వీరికి తనవారు ఇతరులు అనుభేదం తక్కువ, శీలం కలవాడు, రాజునకు (ప్రభుత్వంనకు) ప్రీతిపాత్రుడు కాగలడు. దైవ పూజలు చేయుదురు. అందమైన రూపముండును. తక్కువ అన్నం తిందురు, వెంట్రుకలు ఎర్రగా నుండును, విశాలమైన నేత్రద్వయ ముండును. కాముకులును, నిర్భలమైన బాహువులు కలవారు అగుదురు. శిరస్సున వ్రణం లేదా వ్రణచిహ్నము, వ్రేళ్ళలో పిప్పిగోళ్ళుండును. సేవకులను ప్రీతీతో చూడగలరు. ఇద్దరు స్త్రీలతో కూడిన కుటుంబం పోషింపగలరు. బహుకుటుంబి అగును.

జన్మించింది మొదలు 1, 7, 13 సంవత్సరాలలో జ్వరం లేదా మశూచి వ్యాధి వచ్చును. 3, 12 సంవత్సరాలలో జలగండం, 16, 17 సంవత్సరాలలో విశూచి అనువ్యాధి కలుగును. 25వ సం॥సంతాన యోగం, రాత్రులందు దృష్టిదోషం, 32వ సం॥ ఆయుధంచే దెబ్బతగులును. విదేశాలలో తిరుగును. వ్యవసాయమందు అభిరుచి కలదు. వాతశరీరం, తను జన్మించిన ప్రదేశమందు మరణం సంభవించదు.

ఈ లగ్నం వారికి శని, రవి, కుజ, గురువులు శుభులు, రవి చంద్రులు యోగప్రదులు, చంద్రుడు సముడు, బుధ, శుక్రులు పాపులు, వీరికి ఆది, మంగళ గురువారములు మంచివి. బుధ, శుక్ర వారములు వ్యతిరేకం, వీరు పగడం ధరించుట మంచిది. కుంకుమ ఎరుపు రంగు శుభం.

# వృషభ లగ్నం

**కృత్తి 2, 3, 4, రోహి 1, 2, 3, 4,**

**మృగ 1, 2 పాదములు**




వృషభ లగ్నంలో జన్మించినవారు దృఢమైన మనస్సు, తలచిన పని సాధించేవారు, స్థిరమైన ఆలోచనలు కలిగివుంటారు. వీరికి సాధారణంగ కోపంరాదు. వచ్చినా ఎవరినీ బాధించరు. వీరి మనస్సున కపటముండదు. స్నేహమందు ప్రాణమైనా ఇచ్చుటకు సిద్ధంగ ఉందురు. ధనార్జన చేయుటలో చక్కని ఆలోచనలు చేసి లాభంను పొందుతారు. ఏ విషయమైనా పూర్వాపరాలు ఆలోచించందే చేయరు. వీరికి సంపాదన బహువిధాలుగా వుండగలదు. సంఘంలో పలుకుబడి కలిగి, పెద్దవారితో పరిచయాలవల్ల లాభాలు పొందుతారు. వృధాఖర్చులు చేస్తారు. బంధువులపై ప్రేమ అధికం. జీవిత భాగస్వామి విషయంలో వ్యతిరేకత వచ్చును. ఇంటియందు శాంతిని కోరుచుందురు. వీరు సాధారణంగ, రాయబారులుగా వకీలులుగ, కళాకారులుగా బాగా రాణింతురు. వీరి మానసిక మనో భావాలకు వ్యతిరేకతగల భాగస్వామి లభించగలదు. జాయింటు వ్యాపారాలు కలసిరావు. వీరి మిత్రులే ద్రోహం తలపెడతారు. ఎక్కువ విషయాలు తెలుసుకోవాలనే అభిలాష కలిగివుంటారు. పురుష సంతానం తక్కువ. సంపాదన వ్యయ ప్రయాసలతో కూడికొని వుండును.

రవి చతుర్థాధి పతి అయి కేంద్రాధిపత్యం కలిగినచో శుభ ఫలాలు ఇచ్చును. రవికి శుభగ్రహవీక్షణమున్న గృహ వాహన లాభాలు కలుగును. బలహీనుడైన అనారోగ్యం, మానసిక వ్యధ శత్రువులవల్ల

ఆస్థినష్టం, ప్రభుత్వం వల్ల బాధలు కలుగును. చంద్రుడు తృతీయాధి పతిగ అత్యంతపాపి. చంద్రుడు బలహీనుడై పాప సంబంధంవల్ల దుస్థానమందున్న విపరీత రాజయోగంవల్ల అత్యంత ధనం ఇచ్చును. బలవంతుడైన సామాన్యఫలం ఇచ్చును.

కుజుడు సప్తమద్వాదశాధి పతిగ సహజపాపి. కేంద్రాధిపత్యం సంభవించిన శుభుడగును. శుభదృష్టి నొందగా సప్త భావంనకు శుభఫలం ఇచ్చును. పాప సంబంధంన కళత్ర వ్యాపార, రాజ్యములకు పాపఫలాలు ఇచ్చును.

బుధుడు ద్వితీయ పంచమాధిపతి. పూర్ణశుభుడు, యోగ ప్రదుడు, బలవంతుడై శుభదృష్టినొందిన శుభములు ఇచ్చును. బల హీనుడై పాపసంబంధం పొందిన అపజయం, విద్యావిఘ్నంలు, సంతానమూలక బాధలు, పంచమ భావకారకత్వాలు క్షీణించును.

గురువు అష్టమ లాభాధిపతిగ పాపఫలితాలు ఇచ్చును. కాని బలవంతుడైన లాభ భావ ఫలితాలను అధికంచేయును. బలహీనుడై ఆర్థికనష్టం, జ్యేష్ట సోదర నాశనం, సంతాన నష్టం, వ్యాధులను కలుగజేయును.

శుక్రుడు లగ్నషష్ట భావాధిపతి. పాపిగాషష్టమందు బలహీనుడై స్థితినొంద లాభం ఇచ్చును.

శని నవమ దశమాధిపతి, యోగప్రదుడు. ధనాదాయం బాగా ఇచ్చును. బలహీనుడైనా పాప ఫలాలను ఇవ్వడు, అల్పశుభం ఇచ్చును.

## ద్రేక్కాణ ఫలితాలు

### ప్రథమ ద్రేక్కాణం - వృషభం - శుక్రుడు

ఈ ద్రేక్కాణంన జన్మించినవారు దృఢమైన నిర్ణయం కలిగి వుంటారు. తాముచేయు పనులను ప్రణాళికతో రూపొందించి ఆచరణ యోగ్యంగా చేస్తారు, తమ మనో భావాలను ఇతరులకు తెలుపరు, రహస్యంగా వుంటారు, 'ధనమూల మిదం జగత్' అనుభావంతో వుంటారు. వీరు జీవితంలో అభివృద్ధి సాధింప గలుగు తారు. వ్యతిరేక గ్రహాల బలంవల్ల మొండి పట్టుదలను చేపట్టగలరు, అతివిధేయులుగా వుంటారు, వీరు నాయకులను తమ వశవర్తులుగా చేసి కొందరు, పట్టుదలతో ధనాన్ని బాగా సంపాదించగలరు.

### ద్వితీయ ద్రేక్కాణం - కన్య - బుధుడు

వీరు ఊహాలోకంలో తేలియాడు చుందురు, ఎక్కువ స్థితిలో అంచనాలు వేయుదురు. తెలివి, విచక్షణాశక్తి కలవారగుటచే వ్యవహారమందు చాకచక్యంగా వ్యవహరించగలుగుతారు.

వ్యాపారం చేయుటలో నేర్పరులు, ప్రజాక్షేమకరమగు పనులు చేస్తారు. ఆరోగ్యశాఖ, వ్యాపారం, కార్మిక నాయకులుగా రాణిస్తారు. వీరు గణితం, లలితకళలు మొదలగు సూక్ష్మ శాస్త్రమందు తమ కౌశల్యం ప్రదర్శింప గలుగుతారు. వీరు తమ స్థితిని తాము ఊహించుకొని మసలుటవలన ప్రజలలో మెప్పు పొందగలుగుతారు, యదార్థవాదులు స్థిమితపరులుగ వుంటారు.

### తృతీయ ద్రేక్కాణం - మకరం - శని

వీరు ఆశావాదులు, కష్టించి పనిచేయు స్వభావం కలవారు, నిగ్రహంతో ప్రతిపనిని చేస్తారు. వీరు ఉన్నత ఉద్యోగులుగా వుంటారు, కీర్తి ప్రతిష్టలు పొందుతారు. తాము జన్మించిన కుటుంబానికి పేరు

ప్రఖ్యాతులు ఇవ్వగలరు. జీవితంలో ఒక్కొక్క మెట్టును అధిరోహించి ప్రఖ్యాతి పొందుతారు. నీతి, నియమాలు కలిగి ఆలోచనలతో పనులు చేస్తారు, వీరు ప్రాపంచిక విషయాభిలాషులును, ప్రపంచంలో ప్రజలకు ఉపయోగపడు వారుగనుందురు.

## చంద్రుడు వృషభమందున్న ఫలితాలు

చంద్రుడు వృషభమందున్న తప్పుడు పనులు, కష్టపడి పని చేయువాడు, స్త్రీల మాటలందు గురికలవాడు, కొన్ని కష్టంలను అనుభవించువాడును, తక్కువ వెంట్రుకలు కలవారు అగుదురు. ఎల్లపుడు ఇతరుల పనులు చేయుటలో ఆశక్తి కలిగియుందురు, గురువులకు తల్లితండ్రులకు భక్తుడగును. సభలయందు గౌరవం పొందును.

వీరికి మొదటి సం॥, 3 సం॥ భయం, 7, 9 సం॥ మశూచి వ్యాధి, 10 సం॥ రక్తసంబంధ వ్యాధి, 12 సం॥ ఎత్తైన చెట్టునుండి పడటం, 16 సం। సర్ప భయం, 19 సం॥ దుఃఖం, 25 సం॥ సందేహం లేక జలగండం, 30 సం॥ అంగనకు సంబంధించిన రోగం, 32వ సం॥ వాతజ్వరం వచ్చును. వీరికి శ్లేష్మరోగం ఉండును. శాంతి కలిగిన సాహసవంతుడనిపించుకుంటారు. చంద్రుడు శుభవీక్షితుడైన 66 సం॥ ఆయువు కలిగి, జన్మస్థలాన గాక ఇతర ప్రదేశాలలో దేహత్యాగం చేయును.

వీరికి రవి, శని, శుక్ర, బుధులు శుభులు. శని మాత్రం యోగప్రదుడు, కుజుడు సముడు. చంద్ర, గురులు పాపులు. వీరికి ఆది, బుధ, శుక్ర, శని వారములు మంచివి. వీరు వజ్రం ధరించిన మంచిది. తెలుపురంగు ధరించుట శుభం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Lagna+Parijatam**

* * *